తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
21 జూలై 2025
పేజీలు : 08
Follow :



## నిర్మల్ నుండి బైంసాకు నాలుగు వరసల జాతీయ రహదారి

- కేంద్రం పచ్చ జెండా
- ఫలించిన మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్‌ల కృషి
- రోడ్డు విస్తరణతో తీరనున్న ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు

నిర్మల్ రూరల్,జూలై 21(జనం సాక్షి) : నిర్మల్ నుండి కళ్యాణ్ ఎన్ హెచ్ 61 ప్రస్తుత రెండు(2) వరుసల రోడ్డును తెలంగాణ పరిధిలోని 53 కి.మీ లు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది.

వార్త పేజీ 8లో

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

- కాంగ్రెస్ ప్రభుత్వం మంచికే ప్రాధాన్యత ఇస్తుంది..
- మహిళలకు, రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం..
- రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి..
- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ప్రధాన లక్ష్యం..
- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు..
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ లో 5.50 కోట్ల కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించతలపెట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో కలిసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

వార్త మెయిన్ 11లో

## నాడు ఆదర్శంగా గురుకులాలు

- నేడు అస్వస్థతకు నిర్లక్ష్యానికి నిదర్శనం
- అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పరామర్శ



మంచిర్యాల ప్రతినిధి, జూలై 21 (జనంసాక్షి) : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలిచాయని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలలు అస్వస్థతకు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచాయని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ పేర్కొన్నారు.

వార్త మెయిన్ 7లో

## యువతకు అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్‌శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

వార్త మెయిన్ 10లో

## భూపాలపల్లిలో జర్నలిస్టుల ధర్నా రాస్తారోకో

- దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన
- క్షమాపణ చెప్పాలని జర్నలిస్టుల డిమాండ్..



వార్త మెయిన్ 7లో

## రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కాలువలద్వారా వచ్చేనీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఈ నెల 23 న రిజర్వాయర్ల ద్వారా నీటి విడుదల

స్టేషన్ ఘన్పూర్, జూలై 21 ( జనం సాక్షి ) :నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్ల ద్వారా ఈ నెల 23 న నీటి విడుదల చేసి, దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తామని కాలు వలద్వారా వచ్చేనీటిని రైతులు సద్వినియోగం చేసుకో వాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.




వార్త మెయిన్ 10లో

## అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**ఏటూరునాగారం,జులై 21(జనంసాక్షి) :** మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరం తెలుగు(1), వృక్ష శాస్త్రం (1), రసాయన శాస్త్రం (1), జంతు శాస్త్రం (1), కామర్స్ (1), కంప్యూటర్ సైన్స్ (2), అర్థశాస్త్రం (1), రాజనీతి శాస్త్రం (1), బోధించడానికి గాను అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక తెలియజేశారు. సంబంధిత సబ్జెక్ట్ పీజీ డిగ్రీ లో జనరల్, ఓబిసి అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నవారు అర్హులు అన్నారు. పిహెచ్డి, నెట్, సెట్, ఉన్న అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం కలిగి ఉన్నవారికి వెయిటేజ్ ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, అన్ని జిరాక్స్ కాపీలను ఈనెల 23 సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని కోరారు. డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. నియామకం కమిషనర్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి నిబంధనలను అనుసరించి జరుగుతుందని తెలిపారు.

## వన్ టౌన్ సీఐగా బాధ్యతల స్వీకరణ



**బెల్లంపల్లి, జులై 21, (జనంసాక్షి)** :బెల్లంపల్లి పట్టణ వన్ టౌన్ సీఐగా శ్రీనివాస రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఐగా పనిచేసిన దేవయ్య తాండూర్ సీఐగా బదిలీ కావడంతో శ్రీనివాస రావు నూతన సీఐగా పదవిబాధ్యతలు స్వీకరించారు. నూతనంగా పదవిబాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస రావును సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతానని, గంజాయి అరికడతానని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.

## రిమ్స్ ఉన్నతాధికారులకు ఘన సన్మానం



**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):** తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల హెచ్-1 ఆద్వర్యంలో రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హొదాలో ఉన్న ఉన్నతాధికారులను సోమవారం సన్మానించారు. ఇటీవలే బి హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రోగ్రాం సర్టిఫికెట్ పొందిన సందర్బంగా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, ఇంకా ఇటీవలే రిమ్స్‌సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో డిప్యూటీ సూపరెండెంట్ డాక్టర్లు బండారి నరేందర్, దీపక్ పుష్కర్లను సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ ఆద్వర్యంలో రిమ్స్ లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి అల్లాడి, రమణా చారి, ఇంకాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఆటో యూనియన్ ఎన్నిక



**చెన్నారావుపేట, జూలై 21(జనంసాక్షి):** చెన్నారావుపేట ఆటో యూనియన్ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. అధ్యక్షులుగా సిద్ద ఉపేందర్, గౌరవ అధ్యక్షులుగా కంది కృష్ణా రెడ్డి, కంది క్రిష్ణ చైతన్య రెడ్డి, బండారి సత్యం, ఉపాధ్యక్షులుగా జంపాల భాస్కర్, ముఖ్య సలహా దారులుగా మహమ్మద్ భాషా, అంద్ర చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి అనిల్, క్యాషియర్‌గా ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరీగా కరెడ్ల శివ, కమిటీ సభ్యులుగా ననుమాస గవాస్కర్, వనపర్తి అనిల్, తాళ్ల పెల్లి రమేష్, చిన్నపెల్లి శ్రీధర్, వజ్జంతి రంజిత్‌లను ఎన్నుకున్న ప్రకటించారు.

## జగద్గిరిగుట్ట సంజయ్ పురి కాలనీలో ఆషాడ మాస బోనాలు



**కుత్బుల్లాపూర్ జులై 21 (జనంసాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీలో నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పోత రాజుల విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కామ ప్రతి సంవత్సరం ఫలహారం బండి, బోనాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహాధర్నా**
- **హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్**

**శాయంపేట, జూలై 21 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జూలై 22న గన్ పార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు ఉద్యమకారులుఅధిక సంఖ్యలో పాల్గొనాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ పిలుపునిచ్చారు.వివిధ సంఘాల నాయకులు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలపండి అన్నారు. ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ప్రత్యేకమైన కమిటీ వేయాలి అన్నారు. ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమకారునికి నెలకు 25,000 పెన్షన్ ,గుర్తింపు కార్డు, ఉచిత బస్సు ప్రయాణం , రైల్వే సౌకర్యాలు కల్పించాలి అన్నారు. 10,000 కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు, లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు.



## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**గణపురం, జులై 21(జనంసాక్షి ):** మండలం కేంద్రంలోని గనప సముద్రం సరస్సు కట్ట వద్ద గుర్తు తెలియని శవం సోమవారం లభ్యమయింది. కట్టపై వెళ్తున్న వ్యక్తులు వాసన గుర్తించి చూడడంతో చెట్ల పొదల మధ్యలో కుళ్ళిపోయి గుర్తు పట్టని స్థితిలో ఉన్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చుట్టుపక్కల ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మృతదేహం గుర్తుపట్టని స్థితిలో ఉండటంతో సమాచారాన్ని సేకరిస్తున్నారు.

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు

- **నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు తెలిపిన నమిండ్ల సురేష్**



**చెన్నారావుపేట, జూలై 21 (జనంసాక్షి):** చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు లింగాపురం గ్రామానికి చెందిన నమ్మిండ్ల సురేష్ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి నమిండ్ల సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు మెరుగు యాకయ్య, శంకర్ లింగం, అజ్మీర మోహన్, వేల్పుల బిక్షపతి, యాదనాల కట్టయ్య, నామోజు భాస్కర్, పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి



**మంగపేట జూలై21(జనంసాక్షి) :**పంట పొలంలోనే ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని బాలన్నగూడెంలో సాయంత్రం చోటు చేసుకుంటుంది. మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన తాటి లక్ష్మీనర్సు (48) సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేపిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో పంట పొలంలోనే కుప్పకూలి మృతి చెందాడు. ఈ సంఘటన స్థలంలో ఉన్నటువంటి వ్యక్తులు వెంటనే ఈ విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలపడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నవారు మృతుడి మీద పడి కన్నీరుమునిరయ్యారు. మృతుడికి భార్య సుశీల, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

## తిమ్మరాయిని పహాడ్ ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు



**చెన్నారావుపేట, జూలై 21 (జనంసాక్షి):** మండలంలోని తిమ్మారాయిని పహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. సోమవారం జనం సాక్షి దినపత్రికలో పారిశుద్ధ్య పనులపై పట్టింపేది..! అని వచ్చిన కథనానికి మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు వెంటనే స్పందించారు. తిమ్మరాయిని పహాడ్ పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులను చేయించారు. సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదాన్ని అదేవిధంగా సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి రోడ్ల పక్కన వేసిన వ్యర్థాలను కూడా తొలగింప చేశారు. అలాగే రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను సైతం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన చేసిన సీఎంఓ



**రామకృష్ణాపూర్ జులై 21 (జనంసాక్షి):** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిని సీఎంఓ కిరణ్ రాజ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని పలు వార్డులను తనిఖీ చేశారు. అనంతరం వైద్యులకు, అధికారులకు తగు సూచనలు చేశారు. కార్మికులతో పాటు వారి కుటుంబాలకు సరైన రీతిలో వైద్యం అందించాలని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో కార్మికులకు వైద్యం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట డి.వై.సి.ఏం.ఓ డా. ప్రసన్న కుమార్, సీనియర్ పి.ఓ.ఎండీ.మధర్ సాహెబ్, మ్యాట్రిన్ విజయలక్ష్మి ఉన్నారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన కుప్టీ గ్రామస్తులు



**నేరడిగొండ జూలై17(జనంసాక్షి):** మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఇమ్రాన్‌ని సోమవారం రోజున కుప్టీ గ్రామస్తులు నాయకులు ఆహ్వానించి మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు.శాంతి భద్రతల విషయంలో తాము అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్ టౌన్, జూలై 21,(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల హెచ్.82 సంఘం సభ్యుల సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా లింగన్న, ప్రధాన కార్యదర్శిగా నిరంజన్‌ను , నిర్మల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాస్, రాజేశ్వర్‌లను , భైంసా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా శివాజీ, కరుణాకర్‌లను రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు శేఖవత్ పాషా, ప్రధాన కార్యదర్శి సాయి లు, శ్రీకాంత్, రాము , జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎఫ్‌డిఓగా శివ కుమార్



**ఖానాపూర్ జిల్లా 21 (జనంసాక్షి) :**ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా శివకుమార్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం బాధ్యతల స్వీకరించిన సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఇదివరకు చెన్నూర్ అటవీ క్షేత్రాధికారిగా విధులు నిర్వహించిన శివకుమార్ నిర్మల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్‌డిఓగా పదోన్నతి పై వచ్చినట్లు అలాగే ఖానాపూర్ ఎఫ్‌డిఓగా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.


# మున్నేరు వాగుపై నిర్మాణం అవుతున్న చెక్ డ్యాం హైలెవెల్ బ్రిడ్జి

- నెరవేరుతున్న చెన్నారావుపేట ప్రజల దశాబ్దాల నాటి కల
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- పెద్దికి కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**చెన్నారావుపేట, జూలై 21(జనంసాక్షి):** ప్రత్యేక జీవో 396, 20 ద్వారా రూ. 32 కోట్ల 78 లక్షల నిధులతో పాకాల - మున్నేరు వాగుపై చెక్ డ్యాం హై లెవల్ బ్రిడ్జిలను మంజూరు చేయగా ఆపనులు కొనసాగుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట గ్రామ శివారులో మున్నేరు వాగుపై చెక్ డ్యాం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కొనసాగుతున్న పనులకు సంబంధించిన ఫోటోలను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.20 నెలలు గడిచినా మిగతా రెండు బిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం అన్నారు.తిమ్మరాయినిపహాడ్ నుండి రంగాపురం వెళ్లే రహదారిలోని మున్నేరు వాగుపై రూ.7 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి, బొజెరువు నుండి ధర్మరావుపేట గ్రామాల మీదుగా వెళ్లే మున్నేరు వాగుపై రూ.7 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి, చెన్నారావుపేట మండల కేంద్రం సమీపంలో మున్నేరు వాగు పై రూ.18 కోట్ల 78 లక్షలతో చెక్ డ్యాం కమ్ రోడ్డు బ్రిడ్జి,చెన్నారావుపేట మండల కేంద్రం నుండి ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాలకు వ్యవసాయ పనులు, వ్యాపార అవసరాల నిమిత్తం పనులకు వెళ్లే రైతులు రైతు కూలీలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు.వారి ఇబ్బందులను గమనించి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి ఇరిగేషన్, పంచాయ తీరాజ్ శాఖల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396, 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు తీసుకు రావడం జరిగిందన్నారు.ఆ నిధులతోనే నేడు నిర్మాణ పనులు కొనసాగు తున్నాయన్నారు.నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ శాఖ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్స్‌తో పాటు అన్ని అనుమతులను పూర్తి చేశారని తెలిపారు. వర్షాకాలంలో వాగు దాటే క్రమంలో నీటిలో కొట్టుకుపోయి చాలామంది గల్లంతయ్యారనిఇకమీదట ఎవరూ ఇబ్బంది పడొద్దనే దృఢ సంకల్పంతో సుదీర్ఘకాలపు సమస్యకు స్వస్థి చెప్పినట్లు పేర్కొన్నారు.గత పాలకులకు ఎవ్వరికి రాని ఆలోచన పచ్చని పొలాల మధ్య చెక్ డ్యామ్, హైలెవల్ బ్రిడ్జీతో రెండు మండలాల మధ్య అనుసంధానంగా ఈ బ్రిడ్జి నిర్మాణం జరగనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 20 నెలలు ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయి ఇప్పటికైనా పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల సుదీర్ఘకాల సమస్యను తీర్చాలని కోరారు.రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చి 20 నెలలు గడిచినా కూడా మిగతా రెండు బ్రిడ్జిల నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అమ్మ రాజేష్, కొండ వీటి ప్రదీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్, కుసుమ నరేందర్, నమిండ్ల సురేష్, కడారి సాయిలు, బోడ మురళి నాయక్, సమ్ము నాయక్, పరకాల రాజన్న, కందికొండ విజయ్, మంచోజు మనోజ్ కుమార్, కందకట్ల సాంబయ్య, ధారావత్ రమేష్, మెడబోయిన కుమార్, మూడు రమేష్, రాస మల్ల సతీష్, గొడిశాల సురేందర్, పాల్గొన్నారు.

# జీవో 49 చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**చెన్నూర్ జూలై 21(జనంసాక్షి):** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బందులో భాగంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన,ప్రభుత్వ దిష్టిబొమ్మ,జీవో 49 కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఏర్మ పున్నం మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం ఆదివాసి పేదలను వారి గ్రామాల నుండి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగింది.వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి జీవో 49 చట్టాన్ని తీసుకురావడం జరిగింది.ఈ జీవో అమలు జరగడం కోసం దొడ్డి దారిన ప్రయత్నం చేస్తుందని, దీనివలన 339 గ్రామాలు మూడు లక్షల ఎకరాల భూమిని ఆదివాసి పేదలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వాల్ టైగర్ జోన్, ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యం, శివారం ముసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరుగుతుంది.ఇప్పటికే జిల్లాలో అనేక గ్రామాలు ఖాళీ చేసే ప్రయత్నాలు ప్రారంభించడం జరిగింది. తరతరాలుగా అక్కడే నివాసం ఉంటున్న ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది కానీ అక్కడే అటవీశాఖ అధికారులు ఇల్లు నిర్మించుకోవడానికి లేదంటే ఆంక్షలు విధిస్తూ ఇల్లు నిర్మిస్తే కేసులు పెడతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నేన్నల మండలంలోని కర్జి గ్రామంలో టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు ఉన్నాయని, గత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు కొందరు నిర్మించుకున్నారు,ఇప్పుడు ఆ గ్రామములో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి వేధింపులు కొనసాగుతున్నాయని.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి రెవెన్యూ స్థలం నుండి కనీసం ఇసుక కూడా తీసుకురానివ్వడం లేదని అన్నారు. దీనికి కారణం జీవో నెంబర్ 49 చట్టంలో భాగంగా అటవీశాఖ అధికారులు చేస్తున్న వేధింపులని మొత్తం మీద కేంద్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు వ్యతిరేకంగా ఉన్నాయని వీటిని విరమించుకోకుంటే మరిన్ని పోరాటాలు చేయడానికి వెనికాడబోమని అన్నారు. ఈ బందుకు ప్రజా సంఘాల మద్దతు హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు సామల ఉమారాణి, టీఏజీఎస్ నాయకులు భాగాల మహేష్, సిఐటియు మండల నాయకులు శారద, డివైఎఫ్ఐ నాయకులు సరిత,మహిళ మండలి నాయకురాలు రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోశం, చంద్ర ప్రమీల, మహేశ్వరి,బాపు, ఎల్లక్క, పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై పోషకులకు అవగాహన సదస్సు



**నిర్మల్ బ్యూరో, జూలై 21(,జనంసాక్షి):** పట్టణంలోని స్థానిక విజయ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై పోషకులకి - విద్యార్థులకి సోమవారం ప్రముఖ సైకాలాజిస్ట్ అగ్గిడి శ్రీనివాస్ అవగాహన కల్పించారు.విద్యాభ్యాసంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, అధిక ఒత్తిడిని ఎలా అధిగమించాలో,విజయానికి ఎలా సులువైన బాటలు చేసుకోవాలో, తల్లిదండ్రులు మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఆలోచన దృక్పథానికి ఎలా స్పందించాలో మరియు వారితో ఎలా మెలగాలో అనే అంశంపై అవగాహన కల్పించారు.. అదేవిధంగా పిల్లల భవిష్యత్తుపై తగిన నిర్ణయాలు ఎలా తీసుకోవాలి,ఎలాంటి ప్రణాళికలు వేసుకోవాలి సమాజం పట్ల, తల్లిదం డ్రుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ఎలా మెలగాలో తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల జనరల్ సెక్రెటరీ డిస్ట్రిక్ట్ ఒలంపిక్ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ పిల్లలు పోషకులు ,సైకాలజిస్ట్ చెప్పినటువంటి మంచి విషయాలను పాటిస్తూ భవిష్యత్తులో మంచి ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని, ఉన్నత శిఖరాలకు చేరాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ అంబా రాణి , ట్రెజరర్ ఆడేపు సుధాకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆమెడ కిషన్ ,పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం , ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు , పోషకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, జులై 21(జనంసాక్షి):** మృతుల కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పరామర్శించారు.చెన్నారావుపేట మండలం బొజేరువు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అబ్రపురి నారాయణ, జీడిగడ్డ తండాకు చెందిన గుగులోత్ లచ్చిరామ్ కుమారుడు లోకేష్‌లు మృతి చెందగా మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ గుగులోటు ఈర్య నాయక్, మల్లారెడ్డి మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్, బుల్లూరి నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, బొంత శ్రీను, ఆయా గ్రామాల అధ్యక్షులు రాధారపు బిక్షపతి, బొంద్యాలు, కంచ ప్రభాకర్, కనకమల్లు, మాజీ ఉప సర్పంచ్‌లు కాసాని రమేష్, కుసుమ సతీష్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, శ్రీను, సాంబరాజు, రమేష్, అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు శోభన్ వెంకట్, పాల్గొన్నారు.

# టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

- కేక్‌కట్ చేసిన మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల జులై 21 (జనంసాక్షి):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే 83వ జన్మదిన వేడుకలను టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు అనంతరం.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ,1969 లో కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లికార్జున ఖర్గే 1972%-%2009 ఎమ్మెల్యేగా, 2009%-%2019 ఎంపీగా గెలుపొంది, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్, రైల్వే శాఖ మంత్రిగా తనదైన శైలిలో సేవలను కొనసాగించారు. 2020 లో రాజ్యసభ సభ్యుడిగా ఎంపికై, 2021 నుండి రాజ్యసభ ప్రతిపక్ష నేతగా కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీలో దీర్ఘకాలికంగా కొనసాగుతూ అత్యంత నమ్మకస్తుడిగా మల్లికార్జున కార్గే, ఉన్నారు 2022 లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతూ,తన రాజకీయ అనుభవంతో సామాజిక న్యాయం కోసం, అన్న నిత్య0 పోరాడుతున్న మల్లికార్జున కార్గేకు నిండు నూరేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగే విధంగా దేశ ప్రజలకు తన సేవలను అంకితం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ బాలికల పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికల్లో పలువురు విజేత

**నెరడిగొండ జూలై 21(జనంసాక్షి):** మండలంలోని లఖంపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో సోమవారం రోజున నిర్వహించిన స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహభరితంగా జరిగాయి.విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో పలువు విద్యార్థులు తమ అర్హతను చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువు విద్యార్థులు పోటీ పడగా కఠినమైన పోటీ విజయం అనంతరం ప్రధాన ప్రతినిధిగా పదవికి పలువు విద్యార్థులు చవాన్ సింధు స్కూల్ కెప్టెన్ గా, జాదవ్ ప్రీతి వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.విద్యార్థులు విజయం సాధించినందుకు పాఠశాల విద్యార్థులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయంతో స్కూల్ కౌన్సిల్‌లో వారు ప్రధాన భూమిక పోషించనుంది.స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ తరహా ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో దోహదపడతాయని అన్నారు.విజేతలందరికీ శుభాకాంక్షలుతెలియజేశారు.

## అరుణాచలం సూపర్ లగ్జరి బస్సులను ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



**నర్సంపేట జూలై 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కాణిపాకం, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచల గిరి ప్రదక్షిణ, కాంచిపురం, తంజావురు నుండి విజయవాడ ద్వారా నర్సంపేట కి 5రోజుల టూర్ ప్యాకేజికి రెండు సూపర్ లగ్జరి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సోమవారం మాట్లాడుతూ. నర్సంపేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జర్ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషాకరమణి మిగతా నర్సంపేట ప్రాంత ప్రయాణికులు కూడా బుకింగ్ చేసుకొనే అవకాశం ఉందని ఆమె అన్నారు. ఈ టూర్ ప్యాకేజిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిపో ఆఫీస్ సూపరెండెంట్ రంజిత్ , డిపో సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, డిపో ఆఫీ.స్ స్టాఫ్, సూపర్ వైజర్లు, మెకానిక్ సిబ్బంది డిపో ఉద్యోగులు అధిక పాల్గొన్నారు.

## జీ.ఓ 49 రద్దు కోసం జిల్లా బంద్ విజయవంతం

- పాల్గొన్న అఖిలపక్ష నేతలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 21 (జనంసాక్షి) :** గిరిజన, గిరిజనేతరుల హక్కులను కాలరాసే విధంగా ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 నీ రద్దు చేయాలని కోరు తూ సోమవారం నిర్వహించిన అఖిలపక్ష జిల్లా బంద్ విజయవంతమైంది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 అని రద్దు చేయాలని కోరుతూ గత కొంత కాలంగా అఖిలపక్ష రాజకీయ నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు నిరసనలు ,ఆందోళ నలు చేస్తున్నారు. దీంతో సోమవారం జిల్లా బందుకు పిలుపునివ్వగా వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న ఇతర నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు, వ్యాపారులు స్వచ్ఛందంగా బందు చేయాలని మార్కెట్లో ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా బందోబస్తు చేపట్టారు.

## ఆర్కే 7 గనిని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు




**శ్రీరాంపూర్,జూలై21 (జన ంసాక్షి):** ఏరియాలోని ఆర్కే 7 గనినీ సోమవారం ఏఐటీయూసీ గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా నాయకులతో సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద˘ర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో సాత్ 2ఎ సిమ్‌లో వెంటి లేషన్ సమస్య ఉందని,హ్యాండ్ గ్లౌజెస్ ఇవ్వడం లేదని, గనిలో సరిపడా ఎలక్ట్రిషన్లు లేరని వెంటనే ఎలక్ట్రిషన్ వచ్చేలాగా చూడాలని, ఎలక్ట్రిషన్స్, ఫిట్టర్లకి హెల్పర్లను ఇవ్వడం లేదని కార్మికులు తెలిపారని, దీనిపై గని మేనే జర్ని సంప్రదించగా సానుకూలంగా స్పందించారని త్వరలో అన్ని సమస్యలు పరిష్క రిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీ సంపత్, ఫిట్ సెక్రెటరీ మారపల్లి సారయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సామని సదానందం,మైనింగ్ స్టాఫ్ నాయకులు చంద్రశేఖ ర్, రాజశేఖర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ అనిల్, నాయకులు రాజ్ కుమార్, ఎంబాడీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- కుంజా సూర్య

**మంగపేట జూలై21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు భరోసాగా ఉంటామని ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య అన్నారు. సోమవారం మండలంలోని వివిధ కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. మంగపేట మండల యువజన కాంగ్రెస్ నాయకుడు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతక్రియలో పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి గత కొద్ది కాలం నుండి జ్వరంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సూర్య వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చీమల రామనాథం తల్లి మరణించగా వారి నివాసానికి వెళ్లి దశ దినకర్మలకు హాజరై




వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు ఎన్నిక


- హర్షం వ్యక్తం చేసిన ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాలు

**మల్హర్, జూలై 21(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన శ్రీ సాయివాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కాటారం మండలంలోని వివేకానంద హై స్కూల్ లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావుల ఆధ్వర్యంలో ట్రస్మా భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వీరమనేని సంపత్ రావు, ఉపాధ్యక్షులుగా బోడేటి మంజూల రెడ్డి, ప్రదాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్యదర్శిగా కుడుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. 1989 లో మారుమూల గ్రామమైన తాడిచర్లలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రైవేటు పాఠశాలను స్థాపించిన సంపత్ రావు రికగ్నైజ్డ్ పాఠశాలల సంఘమైన ట్రస్మా సంఘం కాటారం ఏరియా కమిటీ సెక్రటరీ గా ఒకసారి,




మూడు పర్యాయాలు కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులు గా జిల్లా ప్రదాన కార్యదర్శిగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా అంచెలంచెలుగా సంపత్ రావు ఎదిగారు. మల్హర్ రావు మండలం నుండి జిల్లా ట్రస్మా అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల మండలంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, సన్నిహితులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సన్మానం





**పాలకుర్తి, జులై 21 (జనంసాక్షి) :** యువతకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కొరకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కచ్చితమైన హామీ తీసుకున్నందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డిలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన, యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వేరువేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపి సన్మానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో యువత అధికంగా ఉండడం అలాగే గతంలో వారికి ఇచ్చిన మాట త్వరలోనే మినీ స్టేడియం పనులు ప్రారంభం చేసుకుందాం అని, క్రీడల్లో కూడా పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులకు సహకరిస్తానని అన్నారు. క్రీడాకారులకు అండగా ఉంటూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, రాఘవరావు, ఎండీ మదార్, కమ్మగాని, నాగన్న, గాదెపాక భాస్కర్, కమ్మగాని శ్రావణ్, కామారపు సునీల్, ఎండీ యాకుబ్, యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్, ఎలమ కంటి సందీప్, దిలీప్, చిట్యాల రఘు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**రాయపర్తి,జూలై 21(జనంసాక్షి):** రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి,వర్ధన్నపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదని,బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతుల పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తే ఊరుకోమని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు మంత్రిగా పని చేసిన నియోజకవర్గంలో చెన్నూరు పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు సాగునీటి కాలువలను పట్టించుకోకుండా నేడు రైతులపై కపట ప్రేమను వలకబోయడం ప్రజలు నమ్మే స్థితిలో




లేరన్నారు.ఇకనుండి అయినా ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ అభివృద్ధి కొరకు సలహాలు ఇవ్వాలని సూచించారు,లేనిచో స్థానిక ఎన్నికలలో పాలకుర్తి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు,మహిళా నాయకురాలు వనజారాణి,ఏఎంసి డైరెక్టర్ దామోదర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్,నాయకులు గారే బిక్షపతి,చిర్ర మల్లయ్య,పాల్వంచ కోటేశ్వర్ రావు, గోవర్ధన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,ఉల్లెంగల యాదగిరి,రఫీ,పీరని ప్రవీణ్ పాల్గొన్నారు.

## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి



**నల్లబెల్లి, జులై 21(జనంసాక్షి):** బిజెపితోనే గ్రామల అభివృద్ధి సాధ్యమని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముల్క రాజేష్‌తో సహా 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. వీరందరికీ బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నమ్మి వచ్చిన కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. భాజాపాలో యువతకు ప్రాధాన్యత ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని, రాష్ట్ర ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని పొగిడారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం ఆంజనేయులు, కట్ల రామచందర్ రెడ్డి, బుద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, వల్లే పర్వతాలు పాల్గొన్నారు.

## అర్హులందరికి రేషన్ కార్డుల పంపిణీ

• ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, జూలై 21 (జనంసాక్షి):** అర్హులందరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కష్టాలను అర్థం చేసుకొని అహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా అనేక ప్రయోజనాలు లభిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఈ సారి 5 లక్షల 61 వేల రేషన్ కార్డులను ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. గతంలో 2.81 కోట్ల మంది జనాభాకు రేషన్ కార్డులు ఇచ్చారని, ఇప్పుడు 3.10 కోట్ల మంది జనాభాకు రేషన్ కార్డులు ఇవ్వనున్నారని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నదే ప్రభు త్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, బొమ్మగాని బాస్కర్, సుధాకర్రెడ్డి, పెనుగొండ రమేష్, గాడెపాక భాస్కర్, ఎండి మదార్, కదుదూరి ప్రభాకర్, కారుపోతుల శ్రీనివాస్, ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**పర్వతగిరి జూలై 21(జనంసాక్షి):** పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గద్దల రాజు సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మండల వ్యాప్తంగా కొందరి పెత్తనాల వల్ల సామాన్య కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటు న్నారని సామాన్య కార్యకర్తలకు ఎలాంటి గుర్తింపు, గౌరవం లేదని, అందుకే అధికార కాంగ్రెస్ పార్టీ విడిచి బిఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు.

## జిల్లా అభివృద్ధిపై ఓర్వలేకనే మంత్రి సీతక్కపై విమర్శలు

• కాంగ్రెస్ పార్టీ మండలశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట జూలై21(జనంసాక్షి):** ములుగు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధినీ పనులను ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు పని కట్టుకొని ఆదివాసి ఆడబిడ్డ ఐన మంత్రి సీతక్క పై కక్షపూరిత ఆరోపణలు చేయడం హేయమైనచర్యని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ములుగు జిల్లాలో గడచిన పది సంవత్సరాల పరిపాలన కాలంలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి తీరా అభివృద్ధి ఊసే మరచి ఎన్నికల సమయంలో హడావిడిగా ప్రతిపాదన రూపొందించి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు అని వారు దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అనే వాగ్దానాన్ని నిలుపుకోవడం కొరకు నిరంతరం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సుమారు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. అలాంటి మంత్రి సీతక్కపై అనుచిత వాక్యాలు చేస్తే ఇకమీద సహించేది లేదని ఎంతటి వారైనా వారిని కచ్చితంగా స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో మెజారిటీ సాధించి సత్తా చాటుతామని వారు తెలిపారు.

## బాట కోసం వినూత్న నిరసన

• పాలకుర్తిలో రోడ్డుపై అర్ధనగ్న స్నానం చేసిన రైతు

**పాలకుర్తి జూలై 21(జనంసాక్షి):** తన వ్యవసాయ భూమికి దారి లేకుండా గ్రామంలో కుంటను కబ్జా చేసిన వారిపై తగిన



తీసుకోవాలని ఓ రైతు రోడ్డుపై స్నానం చేసి రోడ్డుపై వినూత్న నిరసన తెలిపిన ఘటన సోమవారం మండలం లో జరిగింది, మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన భూమాండ్ల పెద్దాపురం గ్రామంలోని కోమటికుంట, బ్రాహ్మణ కుంట, పక్కన సర్వేనంబర్ 108 లో 2 ఎకరాల 3 గంటలు, సర్వేనెంబర్ 496 లో 1 ఎకరం 2 గుంటల భూమి, 497లో 2 ఎకరాలు, 26 గుంటలు, 502 లో 24 గుంటలు, వ్యవసా య భూమి ఉంది.కుంటల దారి గుండానే రైతు వ్యవసాయ భూమికి వెళ్లాల్సి ఉంటుంది. కాగా ఇటీవల కొందరు రైతులు ఆకుంటలను కబ్జా చేశారు. దీంతో తన వ్యవసాయ భూమికి వెళ్లేందుకు బాటలేకుండా అయింది. ఆందోళన చెందిన రైతు మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తడి బట్టలతో స్నానం చేసి నిరసన తెలిపాడు. రెవెన్యూ అధికారులు తన వ్యవసాయ భూమి వద్దకు బాట లేకుండా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డుపై అనుమతి లేకుండా నిరసన తెలపవద్దని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి పంపించానని ఎస్సై పవన కుమార్ తెలిపారు.

## కెటీఆర్ జన్మదినం సందర్భంగా కుట్టు మిషన్లు పంపిణీ



**నడికూడ, జూలై 21 (జనంసాక్షి):** ఈ నెల 24న కె.టీ.ఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏస్మైల్ కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడికూడ మండలం లోని వివిధ గ్రామాలు, పరకాల పట్టణం లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల కి నడికూడ మండలం లోని మారుతి ఫంక్షన్ హాల్ లో కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), నడికూడ మండల మాజీ వైస్ ఎంపిపి చందా కుమారస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారె డ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వ య కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, సుధాటి వేంకటేశ్వర్ రావు, మండల బీసీ సెల్ అద్యక్షులు పోషాల అశోక్ గౌడ్, మండల యూత్ నాయకులు ముస్కే రాము, పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికంధుల శివ, దోమ పవన్, దురిశెట్టి వెంకటేష్,కంధాల అశోక్,దండు సుధాకర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**స్టేషన్ ఘన్పూర్, జూలై 21 (జనంసాక్షి):** చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా నాయకుడు గుగులోత్ మధు నాయక్ తండ్రి గుగులోత్ సుందర్ మృతిచెందడం జరిగింది.విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు ఉడుగుల రమేష్, జిల్లా నాయకుడు దేవర ఎల్లయ్య, చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ జఫరఘడ్ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్ గౌడ్ సోమవారం గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిల్పూర్ మండల ప్రధానకార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కాదుగాయ రమేష్, మండల నాయకులు కందుకూరి రజినీకార్, పిట్టల రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినికి శుభాకాంక్షలు తెలిపిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్పూర్, జూలై 21 (జనంసాక్షి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండలోని ఆయన నివాసంలో సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో జన్మదినంసందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డికి మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి నిండు నూరే ళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరడం జరిగింది అని సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సింగరాపు శ్యామ్, సిద్ధోజు శ్రీనివాస్ చారి, నీల మహేష్, గుర్రం శ్యామ్ కుమార్, గజావెల్లి యాద గిరి, ముత్యాల వీరేంద్రనాథ్,పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు బే షరతుగా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



**గణపురం, జులై 21(జనంసాక్షి):** జర్నలిస్టులను అవమానకరంగా మాట్లాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావుసోమవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం మంత్రుల రాక సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు జర్నలిస్టులను ఉద్దేశించి ఏం రాస్తారో రాసుకోండి అని ఏం పీకలేరని మాట్లాడడం దారుణం ఆయనఅన్నారు. జర్నలిస్టుల పట్లఅనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని నవీన్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన

• బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర జులై21 (జనంసాక్షి):** మాజీ మంత్రిని ఎర్రబెల్లి దయాకర్ రావుని తన సొంత గ్రామమైన పర్వతగిరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సోమవారం పోచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సంయుక్త కార్యదర్శి కుందూరు వెంకన్న, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, మాజీ ఎంపిటిసి సుదగాని రామ్మూర్తి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మైలపాక యాకయ్య, సీనియర్లు నాయకుడు చిర్ర ఐలుమల్లు, తాండల శోభన్, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియామైలపాక అనిల్,గ్రామ నాయకులు కుందూరు వెంకటసోములు కోటగిరి చంద్రయ్య, మైలపాక మురళి, కుందూరు సుధీర్,నక్క కుమార్, బొమ్మరి మల్లయ్య, ఒల్లంల బిక్షపతి, మైలపాక సైమన్, ఉన్నారు.

## ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే జన్మదిన వేడుకలు



**పరకాల, జులై 21 (జనంసాక్షి):** పరకాల పట్టణం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు మల్లికార్జున్ కర్గే అని,పార్టీ కి సేవ చేస్తూ ప్రజాసేవకు అంకితమై ఇందిరా గాంధీ కుటుంబ సభ్యుడిగా పేరున్న మహానేత మల్లికార్జున ఖర్గే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ, పసుల రమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్, గూడెల్లి సదన్ కుమార్, చెరుపల్లి మొగిలి, సుదమల్ల కిషోర్, గుట్ట రమేష్, గడ్డం శివ, సదానందం, రాజేష్ పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి



**మహా ముత్తారం జులై 21(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కోట రాజబాపు గారిని సోమవారం జిల్లా గ్రంథాలయంలో మహా ముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సదవలి, మాజీ జెడ్పిటిసి లింగమల్ల శారద, దుర్గయ్య, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ ముక్కెర రాజమల్లుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్, మహిళా మండల అధ్యక్షురాలు ధర0 సోత్ సుజాత, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్,మీనాజీపేట మాజీ సర్పంచ్ ఒలపు శంకరయ్య, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, సీనియర్ నాయకులు నూకల రవి, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, గుంపుల వెంకటేష్, కొండ గొర్ల అశోక్, గుండాల మహేందర్, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



**పరకాల, జిల్లా 21 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు కార్యకర్తలు చొరవ చూపాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కోరారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం వార్డు సమావేశంలో భాగంగా 9వ వార్డు ఇన్చార్జి దార్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పావు శెట్టి వెంకటేశ్వర్లు, దుబాసి వెంకటస్వామి, మడికొండ సంపత్ కుమార్, మెరుగు శ్రీశైలం ఇందిరమ్మ కమిటీ సభ్యులు బండారు కృష్ణ, వెల్దండి సురేష్, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పదో వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటా వారికి కష్టమొచ్చిన ఆదుకుంటా

**నర్సంపేట జులై 21 ( జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో కురిసిన వానకు నగర పంచాయతీ ప్రక్కన గల్లిలో ఇండ్లలోనికి వెళ్తున్నా వాన నీటిని జెసిబితో కందకం కొట్టించి ఇండ్లను నీటమునగాకుండా చూసిన కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పదవడివిజన్ ఇంచార్జ్.మోటం రవికుమార్ సోమవా రం తెలిపారు ఆయన మాట్లాడుతూ,ఇళ్లలో నిలిచిన వాననీళ్లు



బయటికి పోవడానికి చాలా కష్టంగా ఉండటంతో.అధికారులతో నగర పంచాయతీ సిబ్బం ది సహకారంతో. ఇంట్లో నిల్వ లేకుండా చూసినట్టు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జవాన్ బోడ,మొగిలి నగర పంచాయతీ సిబ్బంది ఆలువాలా, రాజు,మహేందర్ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మనగాని ,వెంకన్న కొత్తగాట్టు, ప్రశాంత్, కొత్తగట్టు. కుమార్, కుక్కల,సారంగం, కుక్కల, వేణు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగులకు 6000 పింఛన్ ఇవ్వాలి

**మల్హర్, జులై 21(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రంమైన తాడిచేర్ల లో వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని కేసారపు నరేష్ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఈనెల 25వ తారీఖున భూపాలపల్లి జిల్లా



కు వస్తున్నా సందర్బంగా వృద్దులు వితంతువులు వికలాంగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మలహార్ రావు మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లవేన రాజేంద్రప్రసాద్,మీసాల లక్ష్మయ్య,ఇందారపు సుమన్, రేపాల లింగయ్య,కేసారపు రమేష్,,సత్తయ్య,శంకరయ్య,శశిధర్ రావు, పాల్గొన్నారు.

# గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రులు

**రేగొండ జూలై 21(జనంసాక్షి):** శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రులుపీఎస్ నూతన భవనంలో నూతన ఎస్సై గా దివ్యను, కుర్చీలో కూర్చోబెట్టి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే



మాట్లాడుతూ సోమవారం నుంచి కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ప్రజలు ఏ సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాకాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ మండలాల వచ్చిన పాల్గొన్నారు.

# ఆదివాసీల జోలికి వస్తే సహించేది లేదు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు తుడుం దెబ్బ హెచ్చరిక

**కొత్తగూడ జూలై 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జీవో నెంబర్ 49 ని ప్రవేశ పెట్టడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మండల బంద్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఈనెల 21న బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ఏజెన్సీ మండలాలు బందుకు పిలుపునివ్వడం జరిగింది.ఈరోజు కొత్తగూడ మండలంలో బందు లో పాల్గొన్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆదివాసీ ప్రజా సంఘాలు,ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసి దొర పటేళ్ల సంఘం బందులో పాల్గొని బంధుని విజయవంతం చేయడం జరిగింది. ఈరోజు బందుకు సహకరించిన మండల ప్రజలకు వర్తక వ్యాపారులకు కృతజ్ఞతలు తెలుపుతూ...తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, మల్లెల రాము మాట్లాడుతూ "కొమరం భీం"ఆసిఫాబాద్ జిల్లాలో జీవోనెం 49 నీ రద్దు చేయాలనీ ఆదివాసీల అస్థిత్వాన్ని, సాంస్కృతి సంప్రదాయలను ఐదవ షెడ్యూల్ హక్కులు చట్టాలు కాపాడాలని జీవో నెంబర్ 49 ద్వారా ఏర్పాటు చేయబోతున్న కొమరం భీం కన్వర్జేషన్ కరిడర్ కోసం లక్షన్నర ఎకరాల అటవీ భూమిని వన్యప్రాణి సంరక్షణ కోసం 600 కోట్ల రూపాయల కేటాయించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ మహారాష్ట్రని కలుపుకొని కన్వషన్ కెరడర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. జీవో నెం 49 అమలుతో ఆదివాసీల అస్తిత్వం దెబ్బతింటుందని ఎటురు నాగారం భద్రాచలం ఆసిఫాబాద్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసులు కనుమరుగు అయ్యే అవకాశం ఉంది.కాబట్టి ఆ జీవో ను రద్దు చేయాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి సంఘాలు పలు డిమాండ్స్ చేయడం జరిగింది



.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీఏలను పునరుద్ధం చేసి ఐటిడిఏ పరిధిలో ఉన్న 29 శాఖల కలిపి చట్టం చేయాలి.టిఏసి ( ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ) నీ ఏర్పాటు చేయాలి. ఆదివాసులకు ఐటిడిఏ ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీలు ప్రకటించాలి.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి మంత్రి ఆదివాసి ఎమ్మెల్యేలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించి ఐదవ షెడ్యూల్ చట్టాలను హక్కులను కాపాడాలి.పెండింగ్ లో ఉన్న ఆదివాసీ సాగు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్ట బుక్ లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన జిల్లా మండల నాయకులు కుంజ నర్సింగ రావు, పూనేం సందీప్ దొర, ఈక విజయ్, మల్లెల సారయ్య,ఈసం రామ స్వామి, లక్ష్మి నర్సు, సమ్మయ్య, జీవన్, మోకాళ్ళ సుధీర్, ఈక వెంకట్, లక్ష్మి నారాయణ, వట్టం శ్రీను బాబు,ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్దబోయిన బిక్షం, చుంచ సారయ్య వాసం పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి భైంసాకు నాలుగు వరసల

### జాతీయ రహదారికి కేంద్రం పచ్చ జెండా

- ఫలించిన మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్ ల కృషి
- రోడ్డు విస్తరణతో తీరనున్న ట్రాఫిక్ సమస్య,ప్రమాదాలు



**నిర్మల్ రూరల్,జూలై 21(జనంసాక్షి):** నిర్మల్ నుండి కళ్యాణ్ ఎన్ హెచ్ 61 ప్రస్తుత రెండు(2) వరుసల రోడ్డును తెలంగాణ పరిధిలోని 53 కి.మీలు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది .గతంలో స్థానిక ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్,పాల్వాయి హరీష్,ఎంపీ గోడం నగేష్ డిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి ఈ రోడ్డు విస్తరణ పనులపై విన్నవించడం జరిగింది.తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 15 రోడ్లను నాలుగు వరుసల జాతీయ రహదారులుగా నిర్మాణం చేపట్టుటకు రూ.33,690 కోట్ల వ్యయంతో 2028 సంవత్సరం వరకు పూర్తి చేయాలని నిర్ణయించింది.దీనికి సంబంధించిన పూర్తి డిపిఆర్ను త్వరగా తయారు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించడం జరిగింది.ఈ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలతో పాటు,ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి.జాతీయ రహదారి విస్తరణలో నిర్మల్ జిల్లా కు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల నిర్మల్,ముధోల్ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,రామారావు పటేల్ లు కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బీరవెల్లి గ్రామంలో బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ



**సారంగాపూర్,జులై21(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి ,జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, బిఎస్ఐ జిల్లా ట్రెజరీ సేపూరి సిద్ధార్థ, మాల సంఘం జిల్లా ట్రెసరీ రొడ్డ గంగన్న,సలహాదారుడు రాజేశ్వర్, విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే శాంతి మార్గాన్ని చూపెట్టింది గౌతమ బుద్ధుడు అని అంబేద్కర్ తన చివరి రోజులలో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు అని అన్నారు. సోమవారం రోజు బీరవెల్లి గ్రామం లో మాల సంఘ సభ్యులు అందరూ కలిసి గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ బ్యాగరి ఎల్లన్న, తాళ్ళ చిన్నయ్యా, కుల పెద్దమనిషి రాజేశ్వర్, , నిమ్మల ప్రేమానందం, మురళి, నిమ్మల గంగాధర్, ఎర్రన్న, రాజు, మారుతి,సాయి , నరసయ్య,మాల సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ధర్మారెడ్డి ఆరోపణలు

• మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

**నడికూడ, జూలై 21 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు.సోమవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే విధంగా కార్యాచరణ ఉండాలని ఆయన అన్నారు.ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డికి లేదూ అని మండిపడ్డారు,గత పాలకులు అభివృద్ధిని గాలికి వదిలేయడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయారని వాపోయారు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దశలవారీగా గ్రామాలకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు.పరకాల నియోజవర్గ ంలో 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు,మహిళలుకు,విద్య, వైద్యకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నరన్నారు ,బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుం దని ఇచ్చిన మాటను



తప్పకుండా అమలు చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు, కెసిఆర్ చేసిన పాపాలను గత ఎన్నికల్లో ప్రజలు బాగా బుద్ధి చెప్పారని స్థానిక ఎన్నికలలో ప్రజలు మళ్ళీ వారికి అదే తీర్పిస్తారని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దిష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. నడుకుడ మండలంలో కావలసిన సదుపాయాలు ఎమ్మెల్యే దృష్టిలో ఉందని త్వరలోనే వాటిని శంకుస్థాపనలు కూడా చేసుకోవ డం జరుగుతుందన్నారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయ ంతో పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గ్రామ గ్రామాన గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి డా.మలహాల్ రావు,పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారె డ్డి,పెద్దబోయిన రవీందర్ యాదవ్,పాడి ప్రతాప్ రెడ్డి,గోల్కొండ సాధానం దం,మండల బీసీ సెల్ అధ్యక్షులు మోహన్ రావు,నార్లపూర్ గ్రామా కమిటీ అధ్యక్షులు రాజయ్య, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళు రమేష్,రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

• బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్





**బెల్లంపల్లి, జులై 21, (జనంసాక్షి):** నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అబ్కారీ అధికారులతో కలిసి నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలను, 3 ఆటోలను, నాయిని లచ్చయ్య, మాలోత్ దలియా వద్ద పదిహేను లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ హనోక్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులుగాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనే విషయాలు తెలుసుకునేందుకు ఈకార్యక్రమం నిర్వహించమన్నారు. గుడుంబా తయారు చేసినా, సేవించినా, సరఫరా చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా వల్ల ఆరోగ్యం చెడిపోతుందని, దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు దిగజారుతుందని అన్నారు.వారి పిల్లలు చదువుకోకుండా పనికి రాని వారుగా తయారు అవుతారని ఉద్బోదించారు. వాహనదారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు.మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేస్తామన్నారు. వారి రక్షణ కోసం షిటీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు. వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చెక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇస్తామని వివరించారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కుకాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని అన్నారు. భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీలలో ఎవరైనా కొత్తవారు అనుమానా స్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పోక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యసనం గురించి, ట్రాపిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎస్సై చుంచు రమేష్, కన్నెపల్లి ఎస్సై భాస్కర్, బిమిని ఎస్సై విజయ్, వన్ టౌన్ ఎస్సై రాకేష్, సర్కిల్ సిబ్బంది, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్షమాపణ చెప్పాలి

• నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన జర్నలిస్టులు

**రేగొండ జూలై 21 (జనంసాక్షి):** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం భూపాలపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేగొండ మండల జర్నలిస్టులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జులు ధరించి ప్రెస్‌క్లబ్ ఎదుట నినాదాలు



చేశారు.గోరి కొత్తపల్లిలో జరిగిన మంత్రుల పర్యటనకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు.జర్నలిస్టులకు కనీస గౌరవ మర్యాదలు లేకుండా మాట్లాడడం ఎమ్మెల్యే పై మండల జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్టెం కోటిలింగం, సామల తిరుపతి గాజర్ల తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, బండి కమలాకర్ గౌడ్, సుంకరి శ్రీధర్ పటేల్, బత్తుల ఆనంద్ నేత,రాకేష్, పాల్గొన్నారు.

## తిమ్మరాయిని పహాడ్ ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు

• జనం సాక్షి కథనానికి స్పందన



**చెన్నారావుపేట, జూలై 21 (జనంసాక్షి):** మండలంలోని తిమ్మారాయిని పహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. సోమవారం జనం సాక్షి దినపత్రికలో పారిశుద్ధ్య పనులపై పట్టింపేది..! అని వచ్చిన కథనానికి మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు వెంటనే స్పందించారు. తిమ్మరాయిని పహాడ్ పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులను చేయించారు.సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదాన్ని అదేవిధంగా సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి రోడ్ల పక్కన వేసిన వ్యర్థాలను కూడా తొలగింప చేశారు. అలాగే రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను సైతం శుభ్రం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణాలు చేసిన వారిపై చర్యలు తప్పవు



**నర్సంపేట జూలై 21 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో పోచమ్మ గుడి దేవస్థానంలో అవినీతి జరిగిందని సోషల్ మీడియాలో ఆరోపిస్తున్న వ్యక్తులపై 24 గంటలు లోపు నిరూపించాలని పదవ వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆదివారం ఆరోపించారు. సోమవారం రోజు పది గంటలకు నుండి 11 గంటల వరకు అన్ని ఆధారాలతో పోచమ్మ గుడి దేవస్థానంలో కూర్చున్నాను అన్నారు అక్కడ ఏ ఒక్క మనిషి కూడా వచ్చిన దాఖలాలు లేవని మీడియా ముందు ఆరోపించారు.సోషల్ మీడియాలో ఆరోపణలు చేయటం కాదు. కావాలని రాజకీయం చేస్తున్నారు. ప్రతిదీ అమ్మవారు చూస్తున్నారు. అమ్మవారి వద్ద రాజకీయాలు చేయటం ఇది సరి అయిన దా. కావాలంటే నేను టైం ఇచ్చాను టైం కు రాకుండా ఉండటం మీ రాజకీయం ఎలా ఉందో వార్డు ప్రజలకు పట్టణ ప్రజలకు తెలుస్తుంది అని మండిపడ్డారు. వారిపై చట్టపరంగా న్యాయం పరంగా ఉంటానని ఆధారాలతో వచ్చాం.గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి పై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరంగా పోరాటం చేస్తానని అన్నారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పరకాల, జులై 21 (జనంసాక్షి):** రాష్ట్రలో ఇటీవల కాలంలో గురుకులాలు,సంక్షేమ హాస్టల్‌లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు అధికం అవుతున్నాయని,వాటి నిర్మూలనకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ సిబ్బంది ని వెంటనే సస్పెండ్ చేయాలని సైంటిఫిక్ స్టడీ ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ టిఎంజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెను చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని సూచిస్తే ప్రిన్సిపాల్స్ ,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫుడ్ పాయిజన్ ఘటనలకు ఆస్కారం ఏర్పడే విదంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని, ఉన్నత అధికారులు నిత్యం గురుకులాలని సందర్శించాలని వారు కోరారు.

## క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,జూలై 21(జనంసాక్షి):** క్రీడలతో మానసిక,శారీరక ఉల్లాసంగా ఉంటారని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని బంధనపల్లి, గన్నారం, రాయపర్తి, దుబ్బ తండా గ్రామాలలోని యువతకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9 క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు .క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,బిల్లా వెంకట్ రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,ఐత రాంచందర్,పరుపాటి రవీందర్ రెడ్డి,పెరటి యాదవ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్,లేతాకుల మహేందర్ రెడ్డి,ఎండీ యూసఫ్,కుందూరు యాదగిరి రెడ్డి,సంకినేని ఎల్లస్వామి,చందు రామ్,పోగులకొండ వేణు,చందు సతీష్,చిలువేరు సాయి గౌడ్,ఐత రాజు,ఉబ్బని సింహాద్రి,పెద్దగోని జీవన్,చందు లక్ష్మన్,ఐత రవి,ఉబ్బని మధు,బల్లెం యాదగిరి,ఐత జంపి,రాకేష్ ,ప్రవీణ్ ,భూక్య దీప్లా నాయక్,కుక్కల భాస్కర్,దేదావత్ వెంకన్న పాల్గొన్నారు.

## సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలి

**నస్పూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయ్యి సిపిఆర్ఎంఎస్ - ఎన్.ఈ (నాన్ ఎగ్జిక్యూటివ్) మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారి భార్యలు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి పర్సనల్ డిజీఎం ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుంది, కానీ శ్రీరాంపూర్ ఏరియాలో దాదాపు 621 మంది మాజీ ఉద్యోగులు,మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు వారి మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదు. కార్డు రెన్యువల్ చేసుకోక పోవడం వల్ల అత్యవసర పరిస్థితులలో వారి మెడికల్ కార్డు రెన్యువల్ కాని కారణంగా వైద్య సౌకర్యం సకాలంలో అందక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని,ఇప్పటి వరకు మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని వైద్య సేవలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిందిగా కోరడమైనది.

## జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని బందు విజయవంతం



**చింతలమానపల్లి జూలై 21 (జనంసాక్షి):** సోమవారం రోజున జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు డోకే రామన్న. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జీవో నంబర్ 49 ను రద్దు చేయాలని ఆదివాసులు ఒక ప్రకటనలో తెలపడంతో .మా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మా కార్యకర్తలకు ఆదివాసులు తలపెడుతున్న బందుకు మీరు కూడా పెద్ద ఎత్తున బందుకు సహకరించాలని తెలపడంతో మేము మా కార్య కర్తలు జీవో నంబర్ 49ను రద్దు చేయాలని మద్దతు తెలపడం జరిగింది. జిల్లా కేంద్రంలో ప్రవేశపెట్టిన టైగర్ జోన్ ను ఇంతటితో రద్దు చేయకపోతే రానున్న రోజులలో ఈలాంటి బందులను మరింత ఉధృతం చేసి నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి ఈ జీవోను రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కత్తెర్ల భీమేష్ సీడం పెంటయ్య పాల్గొన్నారు

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జులై 21 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుదర్శన్ రెడ్డి నగర్‌లో విరూపాక్ష, పోచమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం నిర్వహించిన బోనాల పండుగ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యుల కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, బల్బిన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి బాబుగౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపులో మోగిన ఒగ్గుడోలు



**బొంరాస్ పేట,జూలై 21(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారుల బృందా నికి తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గొప్ప అవకాశం కల్పించడంతో సోమవారం హైదరాబాద్లోని శాలిబండ అక్కన్న,మాదన్న మహంకాళి దేవాలయ ంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో అద్భుత ప్రదర్శన నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన భాష సంస్కృతిక సంచాల కులు మామిడి హరికృష్ణకు ఒగ్గుడోలు కళాకారులు ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

- **కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్**



**వరంగల్ ప్రతినిధి, జులై 21 (జనంసాక్షి):** రాబోవు ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తూ గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించాలని ఎన్నారై ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ అన్నారు.సోమవారం రాత్రి మండలంలోని వెంకటాపురంలో టిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం కందిపెల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీర్వాదంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ పాఠశాలలు ప్రభుత్వ హాస్పిటల్ లో పడకల పెంపు జిల్లా ఆసుపత్రిగా ఏర్పాటు చేయడం మెడికల్ కాలేజ్ తీసుకురావడం హాస్పిటల్ లో పరీక్షలు చేయించు కోలేని వారి కొరకు ఉచిత డయాగ్నస్టిక్ సెంటర్ తీసుకురావడం మాజీ ఎమ్మెల్యే పెద్ది ఘనత అన్నారు మండల కేంద్రాలకు లింకు రోడ్లు వేయడం ప్రతి గ్రామంలో ఇంటర్నల్ రోడ్లు 100 శాతం నిర్మించడం రైతులకు యూరియా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇచ్చేలా అవసరానికి పెట్టుబడి అందేలా రైతు బందు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందించడం చిన్న వానపడినా కొంత పంట నష్టం జరిగిన రాష్ట్రస్థాయిలో ఆ సమస్యను లేవనెత్తి రైతులకు నష్టపరిహారాన్ని అందించే వరకు నిద్రపోకుండా నర్సంపేటలోనే అందుబాటులో ఉంటూ ఎవరికి ఆపద వచ్చినా .సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి చెక్కులు పార్టీలకు అతీతంగా అందించి దళిత సమాజిక వర్గాలను కూడా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తూ అనేక సంక్షేమ పథకాల ద్వారా నర్సంపేట ప్రాంతాన్ని ఓకే టర్మ్ ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో కరోనా వచ్చినా గాని నేను ఉన్న అంటూ రాష్ట్రంలోనే మొట్టమొదటి హోమ్ ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటుచేసి కరోనా సమయంలో కూడా నర్సంపేట ప్రాంతవాసులకు సేవలందించారు వెంకటా పురం గ్రామం లోలి 100శాతం రోడ్ల నిర్మాణం కొరకు నిధులను కేటాయించగా రోడ్ల నిర్మాణం చేపట్టడం కొరకు కాంట్రాక్టర్లకు అలాట్ మెంట్ చేసిన వెంకటాపురం నుండి తిమ్మాంపేట్ రోడ్డు. బిసి కాలనీ నుండి లక్కమారపల్లె రోడ్డు వెంకటాపురం నుండి మహ్మదాపురం రోడ్డు నిధులు ఉన్న కానీ ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించి గత 20 నెలలుగా పనులను పెండింగ్ పెట్టుకుంటూ కాంట్రాక్టు పనులు జరగకుండా మన గ్రామానికి 20 నెలల కాలవ్యవధిలో తట్టెడు మట్టి కూడా వేయకుండా మాయమాటలు చెప్పి ఆరు గ్యారంటీలు అని హామీలు ఇచ్చి అమలుపరచక పోవడం పనులు చేయకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేసుకోవడం గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణం కొరకు కొబ్బరికాయలు కొట్టి సంవత్సర కాలం నుండి పనులు చేయక మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇంతవరకు అమలు చేయలేదన్నారు.వృద్ధులకు 4000 ఇస్తా అని ఇవ్వకుండా రైతు బందు కూడా పలు దపాలు ఇవ్వకుండా రుణమాఫీ చేయకుండా మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామంలో అభ్యర్థి గెలుపు కొరకు అందరు కంకణ బద్దులమై ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం పిఎసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు నాంపల్లి సుధాకర్ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయ మోహన్ ,మండల నాయకులు ఊరటి రవి, తాళ్లప ల్లి వీరస్వామి,మాజీ సర్పంచ్ దారావత్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ఉరటి జయపాల్ రెడ్డి, గుండె బోయిన రవి, కక్కర్ల సాంబయ్య, ఏడాకుల రమణ రెడ్డి, దుగ్గొండి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్కటి రాజు కుమార్ గ్రామ పార్టీ సభ్యులు ఉపాధ్యక్షులు ఊరటి రామచంద్రు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**



**గణపురం, జులై 21(జనంసాక్షి):** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో రాజకీయ నాయకులకంటే భిన్నంగా అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ ఆశయాలు లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి సోమవారం మీడియాతో అన్నారు. ఈరోజు నీవు అధికారంలోకి రావడానికి అదే మీడియా కారణమని ఆయన అన్నారు. జర్నలిస్టు సోదరులు లేకుంటే నువ్వు చేసిన కార్యక్రమాలు ఏవి ప్రజల్లోకి వెళ్ళేది కాదని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఏ సమయంలోనైనా వెనూ కవుంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తున్నారని ఆయన అన్నారు. కావున తక్ష ణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు బహిరంగంగా జర్నలిస్టు సోదరులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్ జూలై 21 (జనంసాక్షి):** సంక్షేమ సంఘాల నాయకులు కాలనీల అభివృద్ధి లో తమ వంతు పాత్ర పోషించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం గాజుల రామార డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ టు లో నూతన ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో అభివృద్ధికి సంక్షేమ సంఘం నాయకులు కృషి చేయాలని సూచించారు. కాలనీ ప్రజలకు ప్రజాప్రతినిధులకు సంక్షేమ సంఘం నాయకులు వారదులుగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్నా చౌదరి, తారా సింగ్, శివ నాయక్, ప్రసాద్, జునైదు, నూతన కమిటీ సభ్యులు పి వీరారెడ్డి, ఆంజనేయులు, మాధవరావు, జీవన్ బాబు, వెంకట్ రెడ్డి, కుమారస్వామి, వినోద్ కుమార్, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, కళ్యాణకృష్ణ పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు కురువృద్ధుడు అచ్చుత్యానందన్‌కి ఘన నివాళులు



**హయత్ నగర్, జులై 21 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యం లో కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కు సాహెబ్ నగర్ శాఖ, హయత్ నగర్ సిపిఎం పార్టీ శాఖలు కొత్త గణేష్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో సిపి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రమోహన్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి లు సంతాపాన్ని తెలియజేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా 2006 నుండి 2011 వరకు బాధ్యత వహించారు, కేరళ రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రగామి గా నిలపడం లో తన చివరి శ్వాస వరకు వారు పని చేశారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడం లో ముఖ్యపాత్ర పోషించారని, వైద్య, విద్య, అన్ని రంగాల లోనూ కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపించడం లో వీరు విశేష కృషి చేశారు. దేశంలో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బతికినంత కాలం నిబద్ధత తో పనిచేసిన గొప్ప నాయకుడు, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుకు తీరని లోటు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి కొత్త గణేష్ గౌడ్ సర్కిల్ కమిటీ సభ్యులు తిరుమల సంధ్య, ఏబూసి నరసింహ, సంతోష, వెంకటేష్, లక్ష్మీనారాయణ, కవిత, సుశీల, టి రాజు గౌడ్, పాల్గొన్నారు.